TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

సంపుటి :01 | సంచిక :22 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 06 అక్టోబర్ 2026

విలేకరులు కావలెను

జర్నలిస్టులే యాజమాన్యంగా నడపబడుతూ
ప్రజా గొంతుకై అనతికాలంలోనే ప్రభంజనం సృష్టిస్తున్న
స్పందన దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.ఆసక్తి ఉన్న వార
ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించండి
9440657806,9440697806



# వేములవాడ పనులు వేగవంతం

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

## నాణ్యత, సమన్వయానికి ప్రాధాన్యత.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి భక్తులకు మరింత మె-రుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5 :సమీక్షలో ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మౌలిక సదుపాయాల పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేములవాడ (మిగతా 2వ పేజీలో)

# భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

## ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం

## స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్

## 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు



అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ అత్యంత కీలకమైన శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్ ప్రశంసించారు. గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 3 రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీ విచ్చేసిన ఆయన, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం ఒకవైపు రాజకీయంగా, భౌగోళికంగా విభజనకు గురవుతున్న తరుణంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకం అని మాట్లాడారు. ఏ అంతర్జాతీయ వేదిక అయినా భారత్ చర్చలు, సహకారానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని కూడా తాము అనుసరిస్తామని తెలిపారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : గ్లోబల్ టెక్నాలజీ చర్చల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలోనూ భారత్ అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శించిందని పార్మెలిన్ అన్నారు. ఈ క్రమంలోనే 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ వేదికగా భారత్ నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు కురిపించారు. దీనికి 88 దేశాలు, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఆమోదించాయని ఆయన గుర్తు చేశారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సాంకేతిక ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరేలా భాగస్వామ్యం కల్పించడానికి, ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడానికి స్విట్జర్లాండ్ కృషి చేస్తుందన్నారు. 2027 జూన్‌లో జెనీవాలో స్విట్జర్లాండ్ నిర్వహించబోయే తదుపరి గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నట్లు పార్మెలిన్ పేర్కొన్నారు. ఇక్కడ ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' మార్గదర్శకాల

-మిగతా 2 లో..

# ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

- ఫారమ్-6 మార్పులపై సుప్రీం వ్యాఖ్యలు
- సీఈసీ జ్ఞానేశ్ నిర్ణయాలపై పిటిషన్లు..
- కేంద్రం, ఈసీకి సుప్రీం నోటీసులు జారీ
- వారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- 'సర్' కోసం అదనపు డిక్లరేషన్ చేర్చాం
- ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టం




ఎన్నికల సంఘం వంటి బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీ ప్రాతిపదికన జరగాలని, కానీ ఇక్కడ అలా జరగలేదని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈసీ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. "రాజ్యాంగబద్ధమైన సంస్థలు చట్టానికి లోబడి పనిచేయాలి. ఒకవేళ తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని తేలితే, వాటిని రద్దు చేస్తాం"

**మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటాం**

**రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ**

ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం"




# రేవంత్ సర్కార్ కుట్రలు

వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం

బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

లేకుంటే పెద్ద ఎత్తున మేం ఉద్యమిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




# ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్.

సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా

బోనస్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన

# సచివాలయానికి నిలిచిన మంచినీటి సరఫరా!?

హైదారాబాద్:తెలంగాణ రాష్ట్ర సచివాల యానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిం దంటూ కొన్ని వార్తా ఛానళ్లలో ప్రసారమైన కథనాలపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) స్పందించింది. సచివాలయానికి జలమండలి నుంచి అందించే మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిందన్న సమాచారం వెలువడిన వెంటనే జలమండలి అధికారులు స్పందించారు. ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి సచివాలయంలోని మంచినీటి సంపును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల్లో సంపులో నీటిమట్టం పూర్తిస్థాయిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో సచివాలయానికి నీటి సరఫరా నిలిచిపోయిందన్న వార్తల్లో వాస్తవం లేదని జలమండలి స్పష్టం చేసింది.




# బోగస్ ఫారం-7పై సీఈఓ సీరియస్!

హైదరాబాద్, అక్టోబర్ 5:

సర్ లో ఫారం-7ల హడావుడిపై ఎన్నికల యంత్రాంగం సీరియస్ అయింది. ఓట్ల తొలగింపునకు వస్తున్న బల్క్ అప్లికేషన్లలో ఫేక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఈవో సి. సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఫారం-7పై ముందుగా నిబంధనల ప్రకారం ఎంక్వైరీ చేసి, నిజానిజాలు తేల్చిన తర్వాతే యాక్షన్ తీసుకోవాలన్నారు. ఫారం-6, 6ఏ, 7, 8లో కావాలని తప్పుడు సమాచారం ఇస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని క్లారిటీ ఇచ్చారు. ముషీరాబాద్, బహదూర్‌పురలో ప్రీ-ప్రింటెడ్ ఫారం-7ల వీడియోలు వైరల్ కావడంతో ఈ ఇష్యూపై పొలిటికల్ హీట్ పెరిగింది.



## బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జరిపింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది. ర్?లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్? ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్? పరిధిలోని ముషీరాబాద్? నియోజకవర్గంలోని పోలింగ్? బూత్? పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్? బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్? నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది. ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉ ంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ప్రీ-ఫిల్డ్ ఫారం-7 దరఖాస్తుల కుట్రపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌కు టీపీసీసీ ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు ఫిర్యాదు చేశారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషా మహల్ నియోజకవర్గాల్లో ఒకే తరహా ఘటనలు జరిగాయని ఆరోపించారు. ప్రీ-ఫిల్డ్ ఫారం-7లను ఎవరు తయారు చేశారు, ఎక్కడ ప్రింట్ చేశారు, ఎవరు పంపిణీ చేశారు? అనే దానిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారో తేల్చాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం పాత్రపైనా కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమైతే రాజకీయ హోదాతో సంబంధం లేకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారు

(మొదటిపేజీ తరువాయి)

ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించింది. సర్ లేని కాలానికి, నిబంధనల (ఓటర్ల నమోదు నిబంధనలు 1960) ప్రకారం వర్తించే ఫారాలను ఉ పయోగించాలి." అని అందులో ఉంది. మరోవైపు ప్రక్రియలో జరిగిన పేర్ల తొలగింపులు రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ప్రజలు ఇప్పుడు గ్రహించారని ఆమె స్పష్టం చేశారు. "జరిగిన ఈ తొలగింపులు మన రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టంగా తెలుస్తోంది. దీనిపై మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ప్రజలు గ్రహించారని నేను భావిస్తున్నాను. కాబట్టి మా నిరసనను కొనసాగిస్తాం." అని అన్నారు. సీఈసీ స్పష్టంగా, నిస్సందేహంగా అబద్ధం చెప్పారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విరుచుకుపడ్డారు. ప్రధాని భయపడే జెన్ జెడ్ ఓటర్లను తొలగించడానికి సీఈసీ స్వయంగా ఫారం 6ను ఉద్దేశపూర్వకంగా సవరించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షాల ఆదేశాలతో రాజ్యాంగానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఆప్ నేత మనీష్ సిసోడియా ఆ మార్పులపై ప్రశ్నలు లేవనెత్తారు. ఫారం 6ను మార్చడానికి జ్ఞానేష్ కుమార్ అనుమతి తీసుకోలేదని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని సిసోడియా అన్నారు. జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మార్పులు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు ప్రక్రియపై ప్రభావం చూపవచ్చని సిసోడియా ఆరోపించారు. ఫారం 6 అనేది ఒక దరఖాస్తు. దీని ద్వారా అర్హత ఉన్న వ్యక్తి మొదటిసారిగా ఓటర్ల జాబితాలో చేరాలని కోరుకుంటారు.



## సింగరేణి కార్మికులకు పండుగ బొనాంజా

**హైదారాబాద్, అక్టోబర్ 05**: దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్? రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్? రెడ్డి తెలియజేశారు.

# భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)



ఆధారంగానే తాము కూడా ముందుకు సాగుతామని వెల్లడించారు. భారత్- స్విట్జర్లాండ్ ఆర్థిక సంబంధాల్లో ఇండియా- యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య జరిగిన (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కీలకంగా మారుతోంది. భారత్, స్విస్, నార్వే, ఐస్‌లాండ్, లిక్టెన్‌స్టెయిన్‌లతో కూడిన మధ్య కుదిరిన ఈ డీల్ 2025, అక్టోబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. ఈ డీల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, దీని అమలు తీరుపై తాము చాలా సంతోషంగా ఉన్నామని పార్మెలిన్ వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చాక స్విస్ కంపెనీల నుంచి ఆసక్తి బాగా పెరిగిందన్నారు. రానున్న సంవత్సరాల్లో భారత్- స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఒకవైపు స్విస్‌కు వినూత్న సాంకేతికతలు, పెట్టుబడి సామర్థ్యం, అంతర్జాతీయ కంపెనీలు ఉండగా, భారత్‌కు భారీ మార్కెట్, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉన్నాయని ఆయన వివరించారు. ఇలా రెండు వైపులా బలబలాలు ఇరు దేశాలకు మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశాల్ని కల్పిస్తున్నాయని స్విస్ ప్రెసిడెంట్ చెప్పుకొచ్చారు. రవాణా, లాజిస్టిక్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్విస్ కంపెనీలు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాయని వెల్లడించారు. మరోవైపు భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం దిల్లీలో ప్రధానమంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిది. ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికత నేడు మన పునాదికి బలమైన స్తంభాలుగా ఉన్నాయి. నేటి శిఖరాగ్ర సమావేశంతో మన భాగస్వామ్యానికి కొత్త వేగాన్ని, కొత్త శిఖరాలను అందించబోతున్నాం. ఇది పెట్టుబడి, ఆవిష్కరణ, ఉద్యోగాలు, పరస్పర శ్రేయస్సు కోసం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక ప్రణాళిక. దీనితో రాబోయే 15 ఏళ్లలో భారతదేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సాధిస్తాం. స్విట్జర్లాండ్‌లో భారతదేశ ఎగుమతులకు మార్కెట్?ను పెంచడానికి, రెండు దేశాల మధ్య పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి మేము అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దీనివల్ల స్విట్జర్లాండ్‌కు భారతదేశ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతి పెరుగుతుంది. అదే సమయంలో బయోటెక్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి భారతదేశంలోని ముఖ్యమైన రంగాల్లోకి కొత్త స్విస్ పెట్టుబడులను ఆకర్షిస్తాం. ప్రజల మధ్య సంబంధాలే మన భాగస్వామ్యానికి అతిపెద్ద బలం. ఈ రోజు సంతకం చేసిన మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్, యంగ్ ప్రొఫెషనల్స్ అగ్రిమెంట్‌తో స్విట్జర్లాండ్‌లో భారతీయ విద్యార్థులు, పరిశోధకులకు అనేక కొత్త అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యం పట్ల భారత్- స్విట్జర్లాండ్ ఒకే విధమైన నిబద్ధతను పంచుకుం టున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు తమ సహకారాన్ని కొనసాగిస్తాయని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లను ఎదు-ర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అత్యంత కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయని వ్యాఖ్యానించారు. "భారత్, స్విట్జర్లాండ్ రెండూ ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం మేం కలిసి పనిచేస్తాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఇలా ఎక్కడైనా శాంతి కోసం చేసే ప్రతి అర్థవంతమైన ప్రయత్నానికి భారతదేశం నిరంతరం మద్దతు ఇచ్చింది. పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అవసరమనే విషయంలో కూడా మేమిద్దరం ఏకీభవిస్తున్నాం." అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలు తర్వాత ద్వైపాక్షిక సంబంధాల్లో వేగం పెరుగుతుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడు గై పార్మెలిన్‌ను ప్రశంసించారు. "స్విట్జర్లాండ్ అధ్యక్షుడికి స్వాగతం పలకడం నాకు చాలా సంతోషంగా ఉంది. అన్నింటికంటే ముందు భారత్- స్విట్జర్లాండ్ సంబంధాల పట్ల ఆయన నిబద్ధతను నేను అభినందిస్తున్నాను. గత ఏడాది అక్టోబర్‌లో ఆయన వ్యక్తిగత మద్దతుతోనే మేము దేశాలతో చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశాం. యూరోపియన్ ఆర్థిక కూటమితో భారతదేశం కుదుర్చుకున్న మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇదే." అని ప్రధాని మోదీ అన్నారు.

## ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారం 6లో మార్పులు వంటి పలు కీలక నిర్ణయాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్షంగా తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఎన్నికల సంఘం వంటి బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీ ప్రాతిపదికన జరగాలని, కానీ ఇక్కడ అలా జరగలేదని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈసీ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. "రాజ్యాంగబద్ధమైన సంస్థలు చట్టానికి లోబడి పనిచేయాలి. ఒకవేళ తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని తేలితే, వాటిని రద్దు చేస్తాం" అని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే, సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ విధులకు ఆటంకం కలిగించేలా లేదా ఆయనను సస్పెండ్ చేసేలా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి కోర్టు నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలను సీఈసీ ఒక్కరే కాకుండా, ముగ్గురు సభ్యుల కమిషన్ సంయుక్తంగా వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు తమ పిటిషన్‌లో కోరారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు నోటీసులతో ఈ వ్యవహారంపై కేంద్రం, ఈసీ ఎలాంటి వివరణ ఇస్తాయనేది ఆసక్తికరంగా మారింది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.



## వణికిస్తున్న అనుమానాస్పద వైరస్

(మొదటిపేజీ తరువాయి)

వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్‌మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. సైబీరియాలోని యాంటీ-ప్లేగ్? పరిశోధన కేంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాంటీ-ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమోనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్?ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్? , షెలెఖోవ్? నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్? పేర్కొంది. ఏది ఏమైనపప్పటికీ, ల్యాబ్? ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రోటోకాల్?ను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యూమోనిక్ ప్లేగ్? సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్? ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్? వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్? పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్? గవర్నర్? ఇగోర్ కోబ్జెవ్? మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్?ఫెక్షన్? ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్? మాట్లాడుతూ, ఈ ఇన్?ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్? టెక్నీషియన్?తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.

## శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో హుండీ లెక్కింపు

**- మొత్తం ఆదాయం రూ.36,28,312**

**- అన్నదానం ఆదాయం రూ.1,11,149**

**- శ్రీ గణేష్ గడ్డ దేవాలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో ఎన్. లావణ్య**





**పటాన్ చెరు, అక్టోబర్ 5, (స్పందన):** పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 102 రోజులకు గాను హుండీ ఆదాయం 36,28,312 ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శ్రీ గణేష్ గడ్డ ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవాలయంలో వినాయకుడి హుండీలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ.35,17,163 అన్నదానం హుండీ ఆదాయం 1,11,149 (ఒక్క లక్ష 11 వేల ఒక్క వంద 49 రూపాయలు,) మొత్తం హుండీ ఆదాయం 36,17,163 వచ్చిందని శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య లు తెలిపారు. ఈ యొక్క హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. భక్తులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్, పంతులు జగదీష్ స్వామి, చంద్రశేఖర్, అయ్యప్ప స్వామి, సేవ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!

(మొదటిపేజీ తరువాయి)

మారింది. మైసూరు జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ యు-ువరైతు, తమ గోడును నేరుగా డీకే శివకుమార్ ముందుంచారు. "గ్రామాల్లో యు-ువకులకు సొంత ఇళ్లు, పొలాలు ఉండి, కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళ్లు కావడం లేదు. అమ్మాయిలు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, ఎక్కువ జీతం వచ్చే వారినే కోరుకుంటున్నారు. దీంతో 30, 40 ఏళ్లు దాటినా చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ మానసిక వేదనతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు ఇచ్చినట్లే, మా పెళ్లిళ్ల సమస్యను ఆరో గ్యారంటీగా భావించి పరిష్కరించాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువరైతు వినతికి డీకే శివకుమార్ మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత అతడు చెప్పేది శ్రద్ధగా విన్నారు. సభలో కొందరు నవ్వడంతో, ఇది నవ్వుకోవాల్సిన విషయం కాదని, తీవ్రమైన సామాజిక సమస్య అని వారికి సూచించారు. మారుతున్న సామాజిక ప్రాధాన్యతలు, పట్టణ జీవనశైలి ప్రభావం, ఉద్యోగాల స్వరూపం వంటివి వివాహ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వీడియో వైరల్ కావడంతో, వ్యవసాయంపై యువతలో తగ్గుతున్న ఆసక్తి, గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. మంచి ఆస్తులున్న భూస్వాములకు కూడా ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం సీజ్

**రూ.1.20 కోట్ల విలువైనదిగా గుర్తింపు**

**హైదారాబాద్, అక్టోబర్ 05 :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్‌ఐ) అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. పక్కా సమాచారం మేరకు డీఆర్‌ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు చెందిన నగల వ్యాపారిగా గుర్తించారు. అతని లగేజీని తనిఖీ చేయగా, అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. తొలుత కస్టమ్స్ అధికారులు సాధారణ తనిఖీల్లో ఈ బంగారాన్ని గుర్తించారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్‌ఐ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

స్పందన
తెలుగు దినపత్రిక

# గీతంలో ఎడిటింగ్, ప్రచురణపై కార్యశాల

**పటాన్ చెరు, అక్టోబర్ 5, (స్పందన):**



వ్రాతప్రతి నుంచి మార్కెట్ వరకు.. సంపాదకత్వం, ప్రచురణలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, దానిని ఆచరణాత్మకంగా తెలియజేసే రెండు రోజుల కార్యశాల సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ప్రారంభమైంది. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)కు చెందిన ఆంగ్ల, ఇతర భాషల విభాగం దీనిని ఏర్పాటు చేసింది. ఓరియంట్ బ్లాక్ స్వాన్, జుబాన్ బుక్స్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో పాల్గొనే వారికి సమకాలీన ప్రచురణ పద్ధతులపై ఆచరణాత్మక అవగాహనను అందిస్తోంది. ఈ సందర్భంగా, జుబాన్ వారి 'పోస్టర్ ఉమెన్' కలెక్షన్ ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలలో స్త్రీవాద రచయిత్రి, ప్రచురణకర్త, యాక్టివిస్ట్ ఊర్వశి బుటాలియా, ది ఇండియా ఫోరమ్ ఎడిటర్-ఇన్-చీఫ్ సి.రామ్మనోహర్ రెడ్డి, ఓరియంట్ బ్లాక్ స్వాన్. హ్యుమానిటీస్ అసిస్టెంట్ పబ్లిషర్ శ్రీనాథ్ శ్రీధరన్ తో సహా పలువురు ప్రముఖ పబ్లిషింగ్ నిపుణులు పాల్గొంటున్నారు. తొలిరోజు, ఎస్. శ్రీనాథ్ ప్రచురణ వ్యవస్థ, సంపాదకీయ పని విధానాలు, విద్యాపరమైన పుస్తక నిర్మాణం, కాపీరైట్, అనుమతులు, సంస్థాగత శైలి ప్రమాణాలు, అలాగే కంటెంట్, కాపీ ఎడిటింగ్ వంటి అంశాలపై దృష్టి సారించారు. ఒక వ్రాతప్రతిని ప్రచురణ దశకు తీసుకువెళ్లడంలో ఇమిడి ఉన్న సంపాదకీయ, ఉత్పత్తి ప్రక్రియలపై ఇందులో పాల్గొంటున్న వారికి ఆచరణాత్మక అవగాహన కల్పించడానికి, ఒక ప్రత్యేక కాపీ-ఎడిటింగ్ అభ్యాసాన్ని నిర్వహించారు. రెండు రోజు ఊర్వశి బుటాలియా, డాక్టర్ సి. రామ్మనోహర్ రెడ్డిల సెషన్లు ఉంటాయి. 'చారిత్రక రికార్డుల అన్వేషణలో స్త్రీవాదులు', 'స్త్రీవాద ప్రచురణ రాజకీయాలు, ఆచరణ' అనే అంశాలపై ఊర్వశి ప్రసంగించనున్నారు. పోస్టర్ ఉమెన్ ఆర్కైవ్ ను నిర్మించడంలో జుబాన్ అనుభవాన్ని, దాని ప్రచురణ కార్యక్రమం యొక్క పరిణామాన్ని, ప్రచురణ, రాజకీయాలు, భావజాలం, ఆర్థిక శాస్త్రం మధ్య ఉన్న సంబంధాన్ని అన్వేషిస్తారు. అలాగే డాక్టర్ రెడ్డి 'డిజిటల్ వార్తా ప్రచురణ: అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై ప్రసంగిస్తారు.

ఈ సందర్భంగా ఆయన భారతదేశ డిజిటల్ వార్తా రంగం, దాని ప్రభావం, పరిమితులు, ఈ రంగానికి వస్తున్న అవకాశాలను పరిశీలిస్తారు. ఈ కార్యశాల, ఒక వ్రాతప్రతి ప్రయాణంలోని వివిధ దశలైన ఎడిటింగ్, ప్రూఫ్ రీడింగ్ నుంచి ఉత్పత్తి, మార్కెటింగ్, వ్యాప్తి వరకు విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా, విద్య, ప్రచురణ పరిశ్రమకు మధ్య ఉన్న సంబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల, ఇతర భాషల విభాగం అధ్యాపకులు డాక్టర్ దేబ్రదిత చక్రవర్తి, డాక్టర్ ప్రతీమ్ దాస్ నిర్వహిస్తున్నారు.

# గీతంలో ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవం

**పటాన్ చెరు, అక్టోబర్ 5, (స్పందన)**



గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సోమవారం ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవం 2026ను ఘనంగా జరుపుకుంది. పలు విద్యార్థి సృజనాత్మక కార్యక్రమాలతో పాటు విజ్ఞానదాయకమైన ఆతిథ్య ఉపన్యాసంతో ఇవి మరింత ఆకట్టుకున్నాయి. ప్రఖ్యాత వాస్తుశిల్పి సమర్ రామచంద్ర అసోసియేట్స్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ సమరేంద్ర ఎం. రామచంద్ర 'గృహనిర్మాణం: ఒక మానవ దృక్పథం' అనే అంశంపై ప్రసంగించారు. వాస్తుశిల్పాన్ని మానవ-కేంద్రీకృత దృక్పథంతో అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సు వర్ధమాన వాస్తుశిల్పులకు విలువైన అంతర్దృష్టులను అందించింది. ముఖాముఖిలో వక్తతో వారు చురుకుగా సంభాషించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ విద్యార్థి కార్యక్రమాలలో విజేతల సృజనాత్మకత, ఉత్సాహాన్ని గుర్తించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు సుసంపన్నమైన, ఆనందదాయమైన అనుభవాన్ని అందించడంతో పాటు, వాస్తుశిల్ప వృత్తి పట్ల వారిలో మరింత మక్కువను పెంపొందించింది.

# ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల లబ్ధి కోసం వెంటనే 'రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి....

**జహీరాబాద్ అక్టోబర్ 05 (స్పందన)**

న్యాల్కల్ మండలంలోని సమగ్ర వ్యవసాయ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని రైతులందరూ తక్షణమే రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ రిజిస్ట్రీ) అగ్రిస్టాక్ డిజిటల్ గుర్తింపు) పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతు భూమి వివరాలను వారి ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా మరియు మొబైల్ నంబర్‌తో అను సంధానించి ఒక ప్రత్యేక డిజిటల్ ఐడీని కేటాయిస్తారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు సబ్సిడీ ఎరువులు యంత్రాలు మరియు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. రైతు రిజిస్ట్రేషన్(ఫార్మర్ రిజిస్ట్రీ) ద్వారా కలిగే ముఖ్య ప్రయోజనాలు
సబ్సిడీ ఎరువులు విత్తనాల పంపిణీ సహకార సంఘాలు (పిఎసిఎస్) మరియు ఆమో దించబడిన విక్రయ కేంద్రాల (డీలర్ల) వద్ద ఆధార్ వేలిముద్ర (బయోమెట్రిక్) ఆధారంగా యూరియా (డీఏపీ) కాంప్లెక్స్ ఎరువులు మరియు నాణ్యమైన విత్తనాలు సులభంగా పొందవచ్చు. నకిలీ విత్తనాలు బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణకు మరియు ఎరువుల కొరత లేకుండా సరైన సమయానికి రైతులకు అందడానికి ఇది ఉప యోగపడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ డిబిటి) పీఎం-కిసాన్ సంవత్సరానికి లభించే ?6,000 ఆర్థిక సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ కావడానికి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. పీఎం ఫసల్ భీమా యోజన(పియంయఫ్ బివై) పంట భీమా మరియు ప్రకృతి విపత్తుల పరిహారం వేగంగా చెల్లించడానికి ఇది దోహద పడుతుంది. యంత్ర లక్ష్మి వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీ వారు (ఫార్మ్ మెకాజషన్) ట్రాక్టర్లు, రోటో వేటర్లు, పవర్ టిల్లర్లు, హార్వెస్టర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు బిందు(డ్రిప్ అండ్ స్ప్రింకర్) సేద్యం సబ్సిడీ నమోదులో రిజిస్టర్ అయిన రైతులకు ప్రాధాన్యత లభిస్తుంది. పంట కొనుగోలు కేంద్రాలలో సులభంగా ధాన్యం విక్రయం ప్రభుత్వ మద్దతు ధర(ఎంఎస్ పి) కొనుగోలు కేంద్రాలలో వరి, పత్తి జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి సీజన్‌లో మళ్లీ మళ్లీ కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా నేరుగా పంట అమ్మకం చేయవచ్చు. పంట విక్రయించిన తర్వాత సొమ్ము వేగంగ పార దర్శకంగా రైతు బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. సులభంగా పంట రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డ్(కేసిసి) బ్యాంకులలో సున్నా వడ్డీ తక్కువ వడ్డీ పంట రుణాలు మరియు కిసాన్ క్రెడిట్ కార్డులు పొందడానికి పొలం వివరాల వెరిఫికేషన్ ప్రక్రియవేగవంతమవుతుంది. రిజిస్ట్రేషన్ కొరకు కావలసిన పత్రాలు(ఆధార్ కార్డు) పట్టాదార్ పాస్‌బుక్ భూమివివరాలు (1దీపహాణీ) ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ (ఓటీపీ) కొరకు బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌నమోదు ఎక్కడ చేసుకోవాలి న్యాల్కల్ మండల పరిధిలోని రైతులు తమ సమీపంలోని మీసేవకి (కామన్ సర్వీస్) సెంటర్)మీ క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను కలిసి వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సిందిగా కోరడమైనది. అప్పీల్ రాబోయే పంట కాలంలో ప్రభుత్వ ఎరువులు, సబ్సిడీలు మరియు కొనుగోలు కేంద్రాల ప్రయోజనాలు కోల్పోకుండా ఉండటానికి న్యాల్కల్ మండల రైతు లందరూ ఆలస్యం చేయకుండా వెంటనే రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది. జారీ చేయువారు. మండల వ్యవసాయ అధికారి (యంఎఓ)న్యాల్కల్ మండలం సంగారెడ్డి జిల్లా.

# విద్యార్థుల భవిష్యత్‌కు హెట్రో 'చేయూత'!



## సీఎస్ఆర్ నిధులతో జిన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి హెట్రో సేవలు అభినందనీయం: వైస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**జిన్నారం, అక్టోబర్ 5 (స్పందన):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందిస్తూ హెట్రో డ్రగ్స్ సంస్థ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. సీఎస్ఆర్ నిధుల ద్వారా జిన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను అందజేసింది. విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా నిలిచేలా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. జిన్నారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్‌రెడ్డి, హెట్రో డ్రగ్స్ హెచ్ఆర్ భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని వారు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని హెట్రో డ్రగ్స్ సంస్థ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, ఆట వస్తువులు, ఇతర విద్యా సామగ్రిని అందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి కూడా సంస్థ తన వంతు సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న
విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత ఆసక్తిని కలిగిస్తాయని అన్నారు. హెట్రో డ్రగ్స్ హెచ్ఆర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నిరంతరం సహకారం అందిస్తోందన్నారు. విద్యార్థులకు అందించిన బ్యాగులు, షూస్, నోట్‌బుక్స్, స్టేషనరీని సద్వినియోగం చేసుకుని చదువుల్లో ముందంజలో నిలవాలని సూచించారు. కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. మృదుల మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి హెట్రో డ్రగ్స్ సంస్థ విద్యా సామగ్రిని అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అందిస్తున్న సహకారం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్, పూడూరు సుధాకర్, ఏర్పుల వీరేశం, నాగారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# SI, కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత శిక్షణ




## అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి: గుమ్మడిదల ఎస్ఐ కిషోర్ కుమార్

**జిన్నారం , అక్టోబర్ 5 (స్పందన):**



పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఉచిత శిక్షణ అందించనుందని గుమ్మడిదల ఎస్ఐ కిషోర్ కుమార్ తెలిపారు. ఎస్సై , కానిస్టేబుల్ పోస్టుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేకంగా బోధన అందించడంతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా పేద, నిరుద్యోగ, వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు సంబంధించిన దరఖాస్తులను అక్టోబర్ 3 నుంచి 7వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబర్ 10 నుంచి 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలతో పాటు ఫిజికల్ టెస్ట్‌కు కూడా సమర్థంగా సిద్ధమయ్యేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హత, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, పోస్టర్‌లో అందుబాటులో ఉన్న ఞ= కోడ్ ద్వారా కూడా పూర్తి వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని గుమ్మడిదల
ఎస్ఐ సూచించారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.42 కోట్లు తెచ్చిన ఘనత టీయూడబ్ల్యూజే దే...

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర

**నారాయణఖేడ్, అక్టోబర్5(స్పందన)**



జర్నలిస్టుల సంక్షేమ కోసం 42 కోట్లు తెచ్చిన ఘనత టీయూడబ్ల్యూజే దే నని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర అన్నారు. నారాయణఖేడ్ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక సంఘం తమదేనని ఆయన అన్నారు. 2001లో తెలంగాణ కోసం ఉద్భవించి 25 వసంతాలు పూర్తిచేసుకుని జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘమే టీయూడబ్ల్యూజే అని అన్నారు. కరోను సమయంలో సైతం జర్నలిస్టుల కోసం ప్రత్యేక జీవో తీసుకొచ్చి కరోనా బారిన పడిన ప్రతి జర్నలిస్టులకు 20000 అందించిన ఘనత మన సంఘం దేనిని ఆయన కొనియాడారు. అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలు గాని, అక్రిడేషన్ కార్డుల విషయంలో గాని పోరాడిన సంగం మనదేనని అన్నారు. కరోనా సమయంలో 3980 మంది జర్నలిస్టులకు సుమారుగా 7 కోట్ల రూపాయలు వారి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటుచేసిన సంఘం మనది అన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణమే ఆదుకోవాలని ఆలోచనతో సుమారుగా రాష్ట్రంలో 5,000 మంది జర్నలిస్టులకు లక్ష రూపాయలు చొప్పున, అదేవిధంగా ఐదు సంవత్సరాలు వారి కుటుంబానికి 2000 చొప్పున పింఛను, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం మూడు వేల రూపాయలు మొత్తం 5000 రూపాయలు అందించిన సంఘం ఉందంటే అది టీయూడబ్ల్యూజే నని అన్నారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో సైతం గతంలో మన యూనియన్ 25 వేల మందికి ఇప్పిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుత చైర్మన్ పదివేల మందికి కూడామంది కూడా ఇప్పించకుండా కాలం వెళ్ళబుస్తుందన్నారు అడ్డదిడ్డంగా చీకటి జీవోలు తెచ్చి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు రాకుండా కాలం గడుపుతున్నారు. సంక్షేమం కోసం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా దీని ఘనత ప్రస్తుతం ఉన్న చైర్మన్ దే అన్నారు. ఏది ఏమైనాప్పటికీ మన సంఘం ఒక క్రమశిక్షణతో, ఐక్యతతో ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ పరశురాం రాజు, వేణు, నూతనంగా ఎన్నుకున్న పటాన్చెరు అధ్యక్షుడు రాఘవరెడ్డి, నగేష్, తెంజు అధ్యక్షులు తదితరులున్నారు.



## సన్‌సెట్‌లో సిద్ధి.. బీచ్‌లో బ్యూటీ!

సిన్మా, అక్టోబర్ 5: సూర్యాస్తమయ వేళ బీచ్‌లో సిద్ధి ఇద్నాని డ్రీమీ లుక్‌తో అదరగొట్టారు. నిస్సారమైన అలల్లో మోకరిల్లి, ప్రశాంతమైన నేచర్ మధ్య మెరిసిపోయారు. సన్‌సెట్ గ్లోతో సిద్ధి లుక్ మరింత ఎలిగెంట్‌గా కనిపించింది. ఈ పీస్‌ఫుల్ బీచ్ ఫొటో సోషల్ మీడియాలో ఫుల్ అటెన్షన్ దక్కించుకుంటోంది. వాహ్ సిద్ధి.. అంటూ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.



## బాలయ్య వర్సెస్ రాజశేఖర్.. స్క్రీన్‌పై యాంగ్రీ వార్!

సిన్మా, అక్టోబర్ 5:

నటసింహం బాలకృష్ణ--కొరటాల శివ కాంబోపై రోజుకో రూమర్ హీట్ పెంచుతోంది. తాజాగా మెయిన్ విలన్‌గా యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ పేరు ఇండస్ట్రీలో గరం టాపిక్ అయింది. ఇదే నిజమైతే ఇద్దరు పవర్‌ఫుల్ యాంగ్రీ స్టార్స్ మధ్య ఫేస్‌ఆఫ్ మామూలుగా ఉండదంటున్నారు ఫ్యాన్స్. బాలయ్య డబుల్ రోల్‌లో తండ్రీకొడుకులుగా కనిపిస్తారనే టాక్ కూడా ఉంది. డిసెంబర్ ఫస్ట్ వీక్‌లో షూటింగ్ స్టార్ట్ అయ్యే ఛాన్స్ ఉందట. అయితే రాజశేఖర్ విలన్ రోల్‌పై మేకర్స్ ఇంకా అధికారికంగా క్లారిటీ ఇవ్వలేదు. మరి ఈ కాంబో నిజమైతే.. థియేటర్లలో దుమ్మురేపడం పక్కా..



## నాకు ఎవరూ ఏ గిఫ్ట్ ఇవ్వలేదు

ఐటీ సోదాల నేపథ్యంలో తన పేరును ప్రస్తావించడంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించారు. ఆ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకుని మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ మేరకు ఇన్?స్టాగ్రామ్?లో సుదీర్ఘమైన స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. ఇటీవల జరిగిన ఐటీ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్? ప్రీత్ సింగ్ తెలిపారు. 'నాది ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. బాధ్యతాయుత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే టాక్స్ కడుతున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ఇతర నిర్మాణ సంస్థ తరఫున గాని నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లో పాలుపంచుకోలేదు. దేశ విదేశాల్లో ఎవరి పేరు మీద నాకు బినామీ ఆస్తులు లేవు. నాకు ఎవరూ ఎలాంటి ఆస్తులను గిఫ్ట్?గా ఇవ్వలేదు. అలాంటి కాస్ట్?లీ గిఫ్ట్?లను ఎవరైనా ఇచ్చినా సరే తీసుకోకూడదన్నది నా నియమం' అని రకుల్ ప్రీత్?సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాగా, గతనెల 29న ముంబయిలో ఆమె మామ, నిర్మాత వాసు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఆ సోదాలను తనకు లింక్? చేస్తుండడంపై ఆమె తాజాగా స్పందించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.తెలుగుతో పాటు పలు భాషల్లో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్, నిర్మాత జాకీ భగ్నానీని 2024లో వివాహం చేసుకున్నారు. జాకీ భగ్నానీ ప్రముఖ నిర్మాత వాసు భగ్నానీ కుమారుడు. ఇక వాసు భగ్నానీ బాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందారు. ఆయన కుటుంబానికి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ద్వారా ఎన్నో సినిమాలు నిర్మించారు. 'హీరో నంబర్ 1', 'బీవీ నంబర్ 1', 'బడే మియా ఛోటే మియా', 'రెహ్నా హై తేరే దిల్ మే' వంటి చిత్రాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. పనోరమా స్టూడియోస్? సంస్థ హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాణం, పంపిణీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన 'దృశ్యం' చిత్రాలతో పాటు 'రైడ్', 'మిషన్ రాణిగంజ్' వంటి సినిమాలతో ఆ సంస్థకు సంబంధం ఉంది. ఇటీవల అధికారులు సంస్థకు సంబంధించిన ఆర్థిక పత్రాలు, ప్రాజెక్టులకు వచ్చిన నిధులు, ఖర్చులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు సమాచారం. అయితే ఏయే లావాదేవీలపై అనుమానాలు

## బ్లాక్‌లో షామా.. గ్లామర్‌కి సలాం!

సిన్మా, అక్టోబర్ 5:

బ్లాక్ ఎస్తెటిక్‌లో షామా సికందర్ మరోసారి అదరగొట్టారు. బోల్డ్ కట్-అవుట్ డిజైన్‌తో ఉన్న స్టైలిష్ బ్లాక్ డ్రెస్సులో ఫుల్ కాన్ఫిడెన్స్‌తో మెరిసిపోయారు. ఎలిగెంట్ లుక్‌కి గ్లామర్ టచ్ యాడ్ చేసి, తన స్టైల్‌తో నెటిజన్లను ఫిదా చేశారు. ఈ లుక్ చూసి "వాహ్ షామా.. కిర్రాక్ హై అంటూ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.






## హీరో నుంచి డైరెక్టర్‌కి.. కిరణ్‌ది కొత్త 'రియాలిటీ'!

సిన్మా, అక్టోబర్ 5:

వరుస హిట్లతో జోష్‌లో ఉన్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు మెగాఫోన్ పట్టారు. 'కె-13' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిన మూవీకి 'రియాలిటీ' పేరు ఫిక్స్ చేస్తూ గ్లింప్స్, రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. అప్పుల బాధలు, మిడిల్ క్లాస్ లైఫ్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో గ్లింప్స్ ఫుల్ కనెక్ట్ అయ్యేలా ఉంది. కిరణ్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. దేవికా భట్ హీరోయిన్‌గా నటిస్తుండగా శరత్‌కుమార్, సాయికుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలోకి రానున్న ఈ 'రియాలిటీ'పై అంచనాలు గట్టిగానే ఉన్నాయి.



## ప్యారిస్‌లో జాన్వీ..ఇండియన్ లుక్‌కి జై!

సిన్మా, అక్టోబర్ 5:

ప్యారిస్ బీవోఎఫ్ గాలాలో జాన్వీ కపూర్ తన అద్భుతమైన ఇండియన్ లగ్జరీ లుక్‌తో అందరి అటెన్షన్ లాగేశారు. పంకజ్ ఎస్ హెరిటేజ్ డిజైన్ చేసిన రిచ్ అవుట్‌ఫిట్‌లో దేశీ ఎలిగెన్స్, రాయల్ గ్లామర్‌ను అదరగొట్టారు. జాన్వీ స్టన్నింగ్ లుక్ చూసి ఫ్యాషన్ లవర్స్ ఫుల్ ఫిదా అయ్యారు.. "వాహ్ జాన్వీ.. క్యా లుక్ హై" అంటూ నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

## అక్టోబర్ 15న 'జైలర్ 2'

సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'జైలర్ 2' సినిమా మరో పది రోజుల్లో థియేటర్లలోకి రానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న మూవీ ఇది. బ్లాక్ బస్టర్ 'జైలర్' సీక్వెల్ గా రూపొందుతోంది. దసరా కానుకగా అక్టోబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు.
'జైలర్' కథ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే 'జైలర్ 2' కథ




ప్రారంభం అవుతుంది. మొదటి భాగానికి మించి ఉండేలా, భారీ స్థాయిలో స్టార్ కాస్టింగ్ తో ఈ సీక్వెల్ రూపొందించారు. ఇందులో టైగర్ ముత్తువేల్ పాండియన్ గా రజనీకాంత్ తిరిగొచ్చారు. ఆయన భార్యగా రమ్యకృష్ణ, కోడలిగా మిర్నా కనిపించారు. మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, ఎస్జే సూర్య, సూరజ్ వెంజరమూడు, అన్నా రాజన్, యోగిబాబు, జతిన్ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, జాకీ ష్రాఫ్ స్పెషల్ క్యామియో రోల్స్ చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో 'జైలర్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చగా.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. నిర్మల్ ఎడిటింగ్ చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.
.............

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780